చివరి ఊరుపై చిన్నచూపు

- అభివృద్ధికి దూరంగా ధర్మారం తండా
- కన్నెత్తి చూడని పాలకులు, అధికారులు


ధర్మారం తండాలో కూలిపోయిన డ్రెయినేజీ


అధ్వానంగా ఉన్న రహదారి

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం చివరి గ్రామమైన ధర్మారం తండా అభివృద్ధి విషయంలో పాలకులు, అధికారులు చిన్నచూపు చూస్తున్నారు. అన్నిగ్రామాల్లో పలు అభివృద్ధి పనులు నిర్వహిస్తుండగా ధర్మారం తండాలో మాత్రం ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడం లేదు. తండాలను గ్రామ పంచాయతీగా మార్చాలనే ప్రభుత్వ నిర్ణయంతో ధర్మారం గ్రామం నుంచి తండాను వేరు చేశారు. గ్రామంలో సరైన రోడ్లు, డ్రెయినేజీలు లేక గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు.

పంచాయతీ భవనం మంజూరైనా..

ధర్మారం తండాలో గ్రామ పంచాయతీ భవనం ప్రస్తుతం ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలోని ఓ గదిలో నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా స్థలం లేకపోవటంతో పనులు చేపట్టడం లేదు. గ్రామ సమీపంలో ఉన్న అటవీశాఖకు చెందిన స్థలం కొంత కేటాయిస్తే తప్పా భవన నిర్మాణం పనులు ముందుకుసాగేలా లేదు. ప్రజాప్రతినిధులు, ఫారెస్టు అధికారులు కలిసి ఈ సమస్యను పరిష్కరిస్తే తప్పా భవనం నిర్మాణం నోచుకుంటుంది.

పాలనకు ఇబ్బందులు



పంచాయతీకి సొంత భవనం లేక పాలనకు ఇబ్బందిగా ఉంది. భవన నిర్మాణానికి స్థలం కోసం ఎమ్మెల్యే, అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటే తప్పా భవనం నిర్మించే అవకాశం లేదు. – గంగారాం, సర్పంచ్, ధర్మారం తండా

విద్యుత్ సమస్య



విద్యుత్ సమస్య తీవ్రంగా ఉంది. ఎప్పుడు వస్తుందో, పోతుందో తెలియడం లేదు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి. – బానోత్ రవి, ధర్మారం తండా

ఒక రోడ్డే వేశారు



పంచాయతీ ఏర్పడిన కొత్తలోనే ఒక రోడ్డు, ఒక డ్రెయినేజీ నిర్మించారు. అవి కూడా శిథిలావస్థకు చేరుకున్నాయి. అన్ని గ్రామాల్లో మాదిరి సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలి. – లక్ష్మణ్, ధర్మారం తండా

దోపిడీ పాలన పోవాలి


ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: రాష్ట్రంలో దోపిడీ పాలన పోయి అభివృద్ధి జరగాలంటే డబుల్ ఇంజన్ సర్కారు అవసరమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. అమృత్ భారత్ స్టేషన్ల పథకంలో భాగంగా రాష్ట్రంలో 39 రైల్వేస్టేషన్ల ఆధునికీకరణకు రూ.894 కోట్లు విడుదల చేసినందుకు గాను బుధవారం నగరంలోని బీజేపీ కార్యాలయం వద్ద ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. నిజామాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణకు రూ.53.3 కోట్లు మంజూరు చేసినందుకు జిల్లా ప్రజల తరపున వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, పంచరెడ్డి లింగం, నారాయణ యాదవ్, శివప్రసాద్, మాస్టర్ శంకర్, శ్రీనివాస్, రోషన్, వినోద్, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

హిందువులపై దాడులు చేస్తే సహించం


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న వీహెచ్‌పీ నాయకులు

సుభాష్‌నగర్: దేశంలో ఎక్కడైనా హిందువులపై దాడులు చేస్తే సహించబోమని విశ్వహిందూ పరిషత్ అఖిల భారతీయ సంయుక్త మహామంత్రి సురేందర్ జేని హెచ్చరించారు. హర్యానాలోని మేవాడు ప్రాంతంలో జరుగుతున్న అల్లర్లకు నిరసనగా వీహెచ్‌పీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో జీహాదీ మూకల దిష్టిబొమ్మ దహనం చేశారు. అల్లర్లను సృష్టిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, సహ కార్యదర్శి దాత్రిక రమేష్, నాయకులు రాజేష్, నిఖిల్, సాయి, రామకృష్ణ, నరేష్, కసాబ్‌గల్లి నరేష్, సాకేత్, సాయి, వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి


మొక్కను నాటుతున్న డీఆర్‌డీవో చందర్ నాయక్

ధర్పల్లి: నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని డీఆర్‌డీవో చందర్ నాయక్ అధికారులకు సూచించారు. హరితహారం కార్యక్రమం భాగంగా బుధవారం చెరువు తండాలో మొక్కను నాటారు. అనంతరం ఆయన హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారిక, ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీఓ రాకేష్, ఏపీవో వినోద తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి: హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను జాగ్రత్తగా కాపాడాలని డీఆర్డీవో చందర్ నాయక్ అన్నారు. అన్సాన్‌పల్లి గ్రామంలో హరితహారం పనులను ఆయన బుధవారం పరిశీలించారు. మొక్కలు నాటడం, సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. ఎంపీడీవో రాములు నాయక్, పంచాయతీ సెక్రటరి, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

పద్మశాలీలు ఐక్యంగా ఉండాలి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

నిజామాబాద్‌నాగారం: రాజ్యాధికార సాధన కోసం పద్మశాలీలు ఐక్యంగా ముందుకు సాగాలని పద్మశాలి సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీరామ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పద్మశాలి సంఘం కార్యాలయంలో 13న చేపట్టనున్న చలో కోరుట్ల పద్మశాలీల యుద్ధభేరి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పద్మశాలీలకు ఏ పార్టీ టికెట్ ఇవ్వకున్నా బాధపడాల్సిన అవసరం లేదని స్వతంత్రంగా పోటీ చేసి విజయం సాధిద్దామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, సంఘం రాష్ట్ర నాయకులు బూర మల్లేషం, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు దీకొండ యాదగిరి, ప్రధాన కార్యదర్శి పులగం హనుమాండ్లు, ఉపాధ్యక్షులు బిజ్జు దత్తాద్రి,నిజామాబాదు నగర అధ్యక్షుడు గుజ్జేటి వెంకట్ నర్సయ్య, పద్మశాలి ఆత్మీయ సేవా సమితి అధ్యక్షుడు రాపెల్లి గురుచరణ్, సంఘం ప్రతినిధులు డాక్టర్ సత్యనారాయణ,గుడ్ల భూమేశ్వర్,బల్ల లక్ష్మిభాయి,చంద్రబాగ, బెజుగం నర్సింలు, చౌటి భూమేశ్వర్ పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే అభివృద్ధి



ఖలీల్‌వాడి: తెలుగుదేశం పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ నిజామాబాద్ అర్బన్ ఇన్‌చార్జి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం 30, 31 వ డివిజన్లలో ప్రచారం నిర్వహించారు. రూ. 2లకే కిలో బియ్యం పథకాన్ని మాజీ సీఎం ఎన్టీఆర్ అమలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు కల్లేడ గంగాధర్, అహ్మద్, శంకర్ ముదిరాజ్, అర్సపల్లి అశోక్, నవాతే నర్సయ్య, హరీష్, ఖలీమ్, సాయిలు, ఇమ్రాన్ చాహుష్ పాల్గొన్నారు.

కార్మిక గర్జనకు తరలి రావాలి


మాట్లాడుతున్న వనమాల కృష్ణ

ఖలీల్‌వాడి: భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో 4న జరిగే కార్మిక గర్జనకు కార్మికులు వేలాదిగా తరలి రావాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ కోరారు. కోటగల్లీలో ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక అనుకూల చట్టాలను రద్దుచేసి, కార్పొరేట్ కంపెనీలకు అనుకూల చట్టాలను తీసుకొస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ముత్తన్న, ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, ఉపాధ్యక్షులు డి. రాజేశ్వర్ పాల్గొన్నారు.

మహారాష్ట్ర బీఆర్ఎస్ ఇన్‌చార్జిని కలిసిన జెడ్పీ చైర్మన్



నిజామాబాద్ నాగారం: మహారాష్ట్ర బీఆర్ఎస్ ఇన్‌చార్జి కల్వకుంట్ల వంశీధర్‌రావును బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు, గాంధారి ఏఎంసీ చైర్మన్ సత్యంరావు హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పంపుహౌస్ పనుల పరిశీలన


పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం ముబారక్ నగర్‌లో మురుగునీటి శుద్ధి పంపుహౌస్ (యూజీడీ) ట్రయల్ రన్ పనులను బుధవారం ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుతి నగర్, చంద్రశేఖర్ నగర్, హౌసింగ్‌బోర్డు కాలనీ, లక్ష్మీనగర్, లక్ష్మీప్రియనగర్ కాలనీలకు సంబంధించి మురుగునీరు ఈ పంప్‌హౌస్‌కు అనుసంధానమై ఉన్నాయని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పంప్‌హౌస్ నిర్మించినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో నుడా నిధులు రూ. 50 లక్షలతో బీటీరోడ్లు, డ్రెయినేజీ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం తారక్‌రామ్ నగర్‌లో స్మశానవాటిక కోసం స్థలాన్ని పరిశీలించారు. జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షుడు బాజిరెడ్డి జగన్, కార్పొరేటర్ యమున అనిల్, నాయకులు దేవేందర్, ఆకుల తిరుమల్, డీఈ లక్ష్మీనారాయణ, ఈఈ తిరుపతి కుమార్, ఏఈ యోగేష్ పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మెడికల్ కళాశాలలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మాజీమంత్రి, పీసీసీ కోశాధికారి పి సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వేణురాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో వేణురాజ్ మెడికల్ కళాశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు విజయలక్ష్మీ, ఉష, చంద్రకళ, ఆశాబేగం, ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు అష్రాఫ్, నిఖిల్, కిరణ్, శివ, ఇంజమామ్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు బండారి నరేష్, రాంరెడ్డి, జనార్ధన్, సామేల్, నర్సారెడ్డి, రమేష్, బాలాజీ, ఉమ్లా తదితరులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

పురాతన రాతి వస్తువు లభ్యం


పురాతన వస్తువును పరిశీలిస్తున్న గ్రామస్తులు

సిరికొండ: పెద్దవాల్గోట్ గ్రామంలో పురాతన రాతి వస్తువు లభ్యమైనట్లు గ్రామస్తులు తెలిపారు. మల్లన్న గుడి సమీపంలో మామిడి తోట వద్ద గుర్తించినట్లు పేర్కొన్నారు. అది ఇంకా చాలా లోతులో ఉందని వారు తెలిపారు. ఈ విషయమై అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, చిన్న గంగారెడ్డి, నర్సారెడ్డి, రాజేశ్వర్ ఉన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో బుధవారం శ్రీదేవీ, భూదేవీ సహిత వెంకటేశ్వర స్వామి కల్యాణ వేడుకలను కనుల పండువగా నిర్వహించారు. అధిక శ్రావణమాసం శ్రవణా నక్షత్రం శ్రీవెంకటేశ్వర స్వామి వారి నక్షత్రం కావున కళ్యాణం, ప్రత్యేక అభిషేకాలు, అర్చన కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ అర్చకులు రాహుల్ శర్మ తెలిపారు. ప్రతి నెలలో శ్రవణా నక్షత్రం రోజు స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తారని ఆయన తెలిపారు. అలాగే ప్రతి నెల మాసశివరాత్రి రోజు శివ పార్వతుల కల్యాణం, పౌర్ణమి రోజు సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారి కల్యాణవేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రావుల బ్రహ్మానందం, నాయుడు ఆంజనేయులు, కొసరాజు నాగార్జున, నాగేశ్వర రావు, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందులు వేయించాలి



సిరికొండ: పాడి రైతులు తమ పశువులను జాగ్రత్తగా కాపాడుకోవాలని వైస్ ఎంపీపీ తోట రాజన్న తెలిపారు. మండలంలోని రావుట్ల, న్యావనంది గ్రామాల్లో ఆవులకు, గేదెలకు నట్టల నివారణ మాత్రల పంపిణీని బుధవారం నిర్వహించారు. పశు వైద్యాధికారి బాబురావు, సిబ్బంది శ్రీనివాస్, చంద్రశేఖర్, సతీష్, మౌనిక, మమత పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,150	వెండి (కిలో)	77,800
22 క్యారెట్స్	56,380		– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	120	150	గాజరుగడ్డ	30	50
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	50	70
బీరకాయ	70	90	దోసకాయ	20	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	100	130	గోబిగడ్డ	15	30
కాకరకాయ	50	70	గోబిపువ్వు	55	75
వంకాయ	50	70	బీట్‌రూట్	35	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	15	30	గోరుచిక్కుడు	40	60
పుదీనా	70	100	చిక్కుడుకాయ	70	90
క్యాప్సికం	60	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బ్రో (తెలుగు) - 10.40, 1.30, 4.30 7.20, 10.20
స్క్రీన్-2	రాఖీ జౌర్ రాణీ కీ ప్రేమ్ కాహానీ (హిందీ) -1.10, 4.20, 10.40 బేబి-2023 (తెలుగు) -7.30
స్క్రీన్-3	బేబి-2023(తెలుగు)-10.20,1.20, 4.30, 10.30 రాఖీ జౌర్ రాణీ కీ ప్రేమ్ కాహానీ(హిందీ)-7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బ్రో(తెలుగు)-11.00,1.55,4.50 7.45,10.40
స్క్రీన్-2	మెగ్-2(ఇంగ్లీష్)-11.00 1.40 4.20 7.00 9.40
స్క్రీన్-3	రాఖీ జౌర్ రాణీ కీ ప్రేమ్ కాహానీ (హిందీ)-9.25, 1.00,7.15,10.50 బార్బీ(ఇంగ్లీష్)-4.35
స్క్రీన్-4	బేబి(తెలుగు)-11.10 6.30 ఓపెన్ హైమర్(ఇంగ్లీష్)-2.40 10.00
దేవి	బ్రో (తెలుగు)
నటరాజ్	స్లమ్‌డాగ్ హస్బెండ్ (తెలుగు)
లలితామహల్	సామజవరగమన(తెలుగు)
విజయ్	బేబి

క్లుప్తంగా

బీడీ కార్మికులకు ఇళ్లు ఇవ్వాలి



సుభాష్‌నగర్: బీడీ పరిశ్రమలో పని చేస్తూ పీఎఫ్ ఉన్న ప్యాకర్స్, గంప, చాటన్ బట్టి, బీడీ కార్మికులకు జీవన భృతి ఇస్తానన్న సీఎం కేసీఆర్ హామీ ఏమైందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ ప్రశ్నించారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట తెలంగాణ బీడీ – సిగార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఓ ప్రశాంత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్మికులకు 26 రోజులు పని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం మోహన్, నాయకులు జమీల్, విశ్వనాథ్, నారాయణ, మొయినుద్దీన్, ప్రమీల, మోహన్, రాంచందర్, హమీద్, దేవదాస్, రజాక్, చిన్నయ్య, రవి, గణేష్, లింగం, శ్రీనివాస్, సాయిలు పాల్గొన్నారు.

అవినీతి తప్ప అభివృద్ధి శూన్యం



ఖలీల్‌వాడి: నిజామాబాద్ నగర అభివృద్ధిపై ఎమ్మెల్యే చర్చకు సిద్ధమా అని మాజీ మేయర్, కాంగ్రెస్ నాయకుడు ధర్మపురి సంజయ్ సవాల్ విసిరారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నగరంలో ఎక్కడ అభివృద్ధి జరిగిందో ఎమ్మెల్యే చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన 10 ఏళ్లలో అవినీతి జరిగింది తప్ప అభివృద్ధి లేదన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. అసెంబ్లీ, ఎంపీ స్థానాలను కాంగ్రెస్ కై వసం చేసుకుంటుందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నేతలు ప్రమోద్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ పనులు పక్కాగా నిర్వహించాలి

నిజామాబాద్‌నాగారం: శానిటేషన్ విభాగంలో ఉద్యోగులు, కార్మికులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు సూచించారు. బుధవారం నగరంలోని నాందేవాడ జోన్‌లో ఆయన పర్యటించి కార్మికులతో మాట్లాడారు. విధుల్లో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. కార్యక్రమంలో జోన్ ఎస్సై ప్రభుదాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే



ఖలీల్‌వాడి: బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటేనని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం నగరంలోని 41వ డివిజన్‌లో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా చంద్రశేఖర్ కాలనీలో ఇంటింట తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకు గ్యాస్ సిలెండర్లు ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవవేణు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాహెర్‌బీన్‌హందాన్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల కోసం ఆందోళన

డిచ్‌పల్లి: మండల కేంద్రమైన డిచ్‌పల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు వసతి గృహాలను ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కేఅషూర్ డిమాండ్ చేశారు. బుధవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం ధర్నా నిర్వహించారు. డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ హామీ ఇచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ డిచ్‌పల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు సిద్ధు, సాయితేజ, హేమంత్, వైష్ణవి, నమిత, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు ముర్రుపాలు ఎంతో అవసరం

నిజామాబాద్ సిటీ: అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు ఎంతో అవసరమని, దీనివల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని నిజామాబాద్ డివిజన్ సీడీపీవో సౌందర్య అన్నారు. బుధవారం నిజామాబాద్ రూరల్ మండలం గొల్లగుట్ట తండా, కొత్తపేట గ్రామాల్లో తల్లి పాల వారోత్సవాలలో భాగంగా తల్లి పాల ప్రాముఖ్యతను గురించి గర్భిణులకు అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్లు సీతాకుమారి, చక్రధర్‌నగర్ తాండ సర్పంచ్ హరినాయక్, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

నిజామాబాద్ నగరంలో..

నగరంలోని చంద్రశేఖర్ కాలనీలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నందిని, సిబ్బంది ఇంటింటికి వెళ్లి తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. హెల్త్ సూపర్‌వైజర్ యశోద, ఏఎన్ఎం సావిత్రి, అంగన్‌వాడి టీచర్లు శివనంద, శ్రీదేవి, ఆశ వర్కర్ శ్రీలత, కార్యకర్త కవిత పాల్గొన్నారు.

సంక్షిప్తం

బకాయిలు చెల్లించాలి

సుభాష్‌నగర్: మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లోని అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి చక్రపాణి, నాయకులు వరలక్ష్మీ, కవిత పాల్గొన్నారు.

నేడు జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

నిజామాబాద్ సిటీ: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లాలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం సుదర్శనం తెలిపారు.

మొక్కలు నాటడం బాధ్యత

డిచ్‌పల్లి: కాలుష్యనివావరణ, పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం తమ బాధ్యతగా భావించాలని నడిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కులాచారి సతీష్‌రావు అన్నారు. కార్యక్రమంలో ఈవో నిట్టు కిషన్‌రావు, కాలనీ వాసులు మేదరి రాజు, ముల్క దామోదర్, బండి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు చేపట్టడం హర్షణీయం

నిజామాబాద్ నాగారం: నగరంలోని నెహ్రూపార్కు చౌరస్తాలో అభివృద్ధి పనులు బుధవారం ప్రారంభించారు. కాంగ్రెస్‌కు చెందిన మైనార్టీ నాయకుడు సయ్యద్ కైసర్ గతంలో పలుమార్లు చౌరస్తాలో ఐలాండ్ పనులు ప్రారంభించాలని అధికారులకు విన్నవించారు. రూ.10 లక్షలతో పనులు చేపట్టడం హర్షణీయం అన్నారు.

మానసిక వికలాంగులకు శిక్షణ అవసరం

నిజామాబాద్‌నాగారం: మానసిక వికలాంగులకు ప్రత్యేక శిక్షణ అవసరం అని స్నేహా సొసైటీ కార్యదర్శి సిద్దయ్య తెలిపారు. బుధవారం నగరంలోని మారుతీనగర్‌లో మానసిక వికలాంగుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉచిత బస్సు పాస్‌లు సొసైటీ ద్వారా పంపిణీ చేశారు. కార్యక్ర మంలో ప్రిన్సిపల్‌జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరీ, ఆర్టీసీ సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

జక్రాన్‌పల్లి: సికింద్రాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ లలిత హాజరై విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ధర్పల్లి: ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన రిలే దీక్షలు బుధవారం నాటికి 28వ రోజుకు చేరుకున్నాయి. కార్మికులు ఆశన్న, విలాస్, సంతోష్, సాయినాథ్, సాయిలు, సాయవ్వ, రఘు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.

కార్మికులకు అండగా ఉంటాం

నిజామాబాద్‌నాగారం: గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు అండగా ఉంటామని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు అనంపల్లి ఎల్లయ్య తెలిపారు. బుధవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.